

# నాకీ పెళ్ళి వద్దు

— ప్రఫుల్లచంద్ర


పందిట్లో మంగళవాద్యాలు హఠాత్తు: ఆగి పోయాయి. వందడిగా కబుర్లు చె: :కుం టున్న పెద్దమనుషుల నోళ్లు ఒక్క :రిగా బిగిసుకుపోయా:. హడావుడిగా :టూ యిటూ పరుగులు తీస్తున్న పట్టుచీరలు డన్ బ్రేక్ వేసినట్టు ఆగిపోయాయి. అసలు వ :ువే స్తంభించిన ఆ వాతావరణంలో :మ్ ధామయ్య—(అసలుపేరు పరంధామ :య్య!) శివతాండవం చేస్తూ "ఏమయ్యా :వా! మాట్లాడవేం? ఈ అమ్మాయి నీ :న్న కూతురు కాదూ? ఈమె పెళ్ళికాక :డానే గర్భవతి కాలేదూ? ఈమె చంకనున్న :డ్డకు అసలుతండ్రి ఎవరో నీకు తెలుసా?" గర్జి స్తున్నాడు.

అన్నివైపులా వెయ్యిశరాలు ఒక్కసారిగా దూసుకువచ్చినట్టు విలవిలలాడి భోరున ఏడుస్తూ పందిరిలోంచి యింట్లోకి పారి పోయింది సుమతి. గంభీరంగా శూన్యం లోనికి చూస్తూ వుండిపోయాడామె భర్త రాఘవ. జానకిరామయ్య-పెళ్ళికూతురు-తండ్రి నోట మాటరాక నిలబడిపోయాడు. అతడసలు సుమతీ, రాఘవల్ని పెళ్ళికి పిలవాలనుకో లేదు. కాని రాఘవ పెళ్ళిఖర్చులకి అయిదు వేలు అప్పుయిచ్చి దేవుళ్ళా ఆదుకున్నాడు. పిలవకపోతే బాగుండదని పిలిచాడు. కాని వియ్యంకుని ఆర్భాటం చూస్తోంటే పీటల మీద పెళ్ళి చెడగొట్టేటట్టున్నాడు. ఏమి చెయ్యాలో, అతనిని యెలా శాంతింప జేయాలో తెలియక ఆందోళన చెందుతున్నాడు జానకిరామయ్య.

సుమతి అక్కడ నుండి పారిపోగానే నైతికవిజయం సాధించినట్టుంది ధూమ్ ధామయ్యకి. "మీది కాలుజారే వంశం అని తెలియక పెళ్ళికి ఒప్పుకున్నానయ్యా!" అంటూ నోటికి స్వతంత్రం యిచ్చేసాడు.

జానకిరామయ్య గజగజలాడిపోతున్నాడు. అంతవరకూ గంభీరంగా వూరుకున్న రాఘవ ముందుకు వచ్చి మామగారితోబాటు ధూమ్ ధామయ్యని శాంతపరచడానికి ప్రయ

## దీపావళి స్పెషల్ ట్యూబ్ లైట్




త్నించాడు.

అతడు శాంతంగా బ్రతిమాలుతున్నకొద్దీ అగ్గిమీద గుగ్గిలమే అయాడు ధూమ్‌ధామ్.

"ఎక్కడా పిల్ల దొరకనట్టు కాలు జారిన అమ్మాయిని కట్టుకున్నావ్. ఎవడికో పుట్టిన బిడ్డను నీ బిడ్డగా చెప్పుకుంటున్నావ్! మగతనం లేదేమో నీకు! మగతనం లేనివాళ్లు మాట్లాడకూడదు. అదీ మర్యాద!" అన్నాడు ధూమ్‌ధామ్ ఆర్భాటంగా.

చుట్టూ చేరి ఆసక్తిగా వింటున్న పెద్దలు నవ్వుకున్నారు. పరిస్థితి చక్కదిద్దడానికి బదులు-తనకు అవమానం జరుగుతోంటే నవ్వుకుంటున్న పెద్దల్ని తీవ్రంగా చూశాడు రాఘవ. అందరి నోళ్ళూ మళ్లా మూతలు పడ్డాయి.

"అయితే మీ వంశంలో ఎవరూ.... ఎవ్వరూ....యెప్పుడూ ఏ తప్పూ చేయ లేదంటారు!" కవ్వింపుగా అడిగాడు రాఘవ.

"మాది తల వంచని వంశమయ్యా.... ఏం అనుకుంటున్నావో!"

"తల వంగదా? పాపం అదేం రోగం!!"

ఊహించని తీవ్రత-అందులోనూ మగ టిమ లేని ఒక అర్భకుని నుండి-ఎదురయే సరికి ధూమ్ ధామయ్య ఒళ్ళు మండింది.

రోగం!....రోగంటు!....యెంత మాట ఒదిలాడు!

"అబ్బాయ్ హద్దులు మీరుతున్నావ్!" హుంకరించాడు ధూమ్‌ధామ్.

"హద్దు మీరింది మీరు! మానవత్వాన్ని మరిచి యెవరో చేసిన తప్పుకు మా మామ గార్ని ఆర్భాటంగా అవమానిస్తున్నది మీరు! ళ్లకు పొగరు కమ్మి కల్లు తాగిన రాక్షసు లా, నిప్పుతొక్కిన కోతిలా చిందులు స్తున్నది మీరు! నాకు మగతనం లేదని గింది మీరు! అన్నవాడు పడడానికి ద్ధంగా వుండాలి...."

శరీరంలో ఏ అవయవానికీ లేని ప్రాము ఖ్యత నోటికి వుందని గుర్తించి, నోటి శక్తిని అమితంగా పోషించుకుంటూ వచ్చి, అనేక ఘన కార్యాలు నోటి మాటతో సాధిం చిన ధూమ్‌ధామయ్య-తనకంటే శక్తి వంత మైన నోరు ఎదురుదాడి ప్రారంభించేసరికి- నివ్వెరపోయి నోరు మూసేసాడు ఒక క్షణం. అతడేకాదు చుట్టూ కూడా వున్నవాళ్లు. ఉప్పెన వచ్చి పిల్లకాలువలను కప్పివేసినట్టు రాఘవ నోటిశక్తి అందరి నోళ్ళూ మూసే సింది. కాని అందరూ లోలోనే యీ పెళ్ళి పెటాకులు కాబోతున్నదని భయపడుతూనే వున్నారు....పరిస్థితిని గమనించి, ఆవేశాన్ని తగ్గించుకొని "మనం మనుషులం. పొరపాట్లు చేస్తూవుంటాం. ఎదుటివాడి తప్పును క్షమించే మానవత్వం మనకుండాలి .... ఎదుటివాడి గాయాన్ని రేపి, బాధతోవాడు ఏడుస్తోంటే వినోదించడం మానవత్వం కాదు....నిజానికి మీ కొడుకులు శ్రీరామ చంద్రులా? ఎప్పుడూ తప్పుడు పనులు చేయలేదా?" సౌమ్యంగా అడి గాడు రాఘవ, ఈసారి.

తన నోరు మూతపడిపోవడం ఘోరమైన అవమానంగా తోచి, రాఘవ స్వరం తగ్గగానే రెచ్చిపోయాడు ధూమ్‌ధామ్.

"నాది కాదయ్యా పొగరు! కామంతో కళ్ళు మూసుకుపోయి రొచ్చుగుంటలో పడి దొర్లిందే నీ పెళ్ళాం....దానికి పొగరు. కామం కూడా వంశపారపర్యంగా వస్తుంది. మాకు అంటగట్టబోయే పెళ్ళికూతురు ముండ కూడా కామినీ పిశాచం ఏమో ఎవరు చూడ వచ్చారు? మాకీ పెళ్ళివద్దు" గర్జించాడు.

జానకిరామయ్య గుండెలో బాంబు పేలింది. అతని బంధువులంతా ఒక్కసారిగా మేల్కొన్నట్టు చైతన్యంపొంది-పెళ్లి చెడగొడుతున్నం దుకు రాఘవని తిట్టడం ప్రారంభించారు.

"బాబూ! నీవు చాలా గొప్పవాడివి. శీలం కోల్పోయిన అమ్మాయిని పెళ్ళిచేసు కున్నావు. కానీ యిప్పుడు పెళ్ళి చెడిపోతే మా అమ్మాయిని యెవరూ చేసుకోరు.... చేతులెత్తి మొక్కుతా. గొడవ మాని యిక దయచెయ్యండి బాబూ" అని పెళ్ళికూతురు తల్లికూడా అనేసరికి ఖిన్నుడైపోయాడు రాఘవ. ఆమె స్వరంలో అభ్యర్థనకంటే వ్యంగ్యమే ధ్వనించింది.

మరొక విజయం సాధించినట్టు ఉప్పొంగి పోయాడు ధూమ్‌ధామ్. అతని చెయ్యి అప్రయత్నంగా మీసం దువ్వింది!

రాఘవ మంచివాడు. అయితే యీ మంచి తనాన్నే ఆసరాగా తీసుకుని తమ పనులు జరుపుకుంటూ మంచివాడికే ఎసరుపెట్టడాన్కి ప్రయత్నిస్తుంది సమాజం. మరి చెడ్డవాడిని తిడితే వాడు తిరిగి తిడతాడు లేదా కొడతాడు కదా! మంచివాడిని తిడితే-తన మంచితనం కాపాడుకోడానికి — అతడు అవమానాన్ని సహించి వూరుకుంటాడు. అందుకే సమాజం దుర్మార్గుణ్ని అందలం యెక్కించి, ఆ అంద లాన్ని మంచివాడిచేత మోయిస్తుంది! ఈ ధర్మ సూక్ష్మాన్ని గుర్తించాడు గనుక రాఘవ తన మంచితనం—చేతగాని తనంగా పరిగ ణింపబడకుండా—అవసరం అయితే కాఠి న్యమూ వహిస్తాడు. అవమానించిన వాడికి బుద్ధి చెప్పకుండా వదలడు. ఏదో నిర్ణయానికి వచ్చినట్టు అతని మొగం కాఠిన్యం దాల్చింది.

"సుమతీ!" ప్రళయకాల రుద్రుడిలా గర్జించాడు.

ఆ గర్జనకు-ఏదో బలీయమైన అదృశ్య శక్తి బరబర యీడ్చుకువచ్చినట్లు ఇంట్లోంచి పడుతూ లేస్తూవచ్చి యిక శక్తి లేనట్టు పందిరి రాటవద్ద కూలిపోయి, భర్తను చూస్తూ వద్దు వద్దండీ యిక రగడ చేయవద్దు—అని ప్రార్థిస్తున్నట్టు చేతులు పిచ్చిగా వూపుతూ

స్పృహతప్పి పడిపోయింది, సుమతి.

హఠాత్తుగా జరిగిన యీ సంఘటన అందరినీ కలచివేచింది. స్త్రీలందరూ ఆమె చుట్టు చేరి ఉపచారాలు మొదలుపెట్టారు. ఆమె క్రమంగా కోలుకుంటున్న కొద్దీ అందనోళ్ళకు మళ్ళా స్వతంత్రం వచ్చేసింది.

అందరూ రాఘవను శాంతించమని మంలించేవారే, ధూమ్‌ధామ్‌ని బతిమాలేవారే.

వాళ్ళని చూచి "వ్యక్తిత్వంలేని మంద తిండికి తయార్? కాళ్ళమీద పడడానికీ తయార్! కాని ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ఒక సమస్యనీ సరిష్కరించలేని మూఢులు!" అనుకొని పళ్లు పటపట లాడించాడు రాఘవ,

సగర్వంగా మీసం మెలివేస్తున్న ధూమ్‌ధామ్‌ని చూచేసరికి అతని కోపం మిన్నుముట్టింది. రుసరుసలాడుతూ యింట్లోకి వెళ్ళాడు.

"తోకముడిచి పారిపోతున్న కుక్క!" సంతోషపడిపోయాడు ధూమ్‌ధామ్.

కాని యింతలోనే రాఘవ తిరిగివచ్చాడు. "మీది తలవంచని వంశం కాదూ! మీలో ప్రతి మగా, ఆడా, ఒక్కొక్క మాణిక్యం! మచ్చలేని మాణిక్యం కదూ! యెవరూ యెప్పుడూ తప్పుడు పనులు చేయలేదు కదూ?" సవాలు చేస్తున్నట్టు అడిగాడు రాఘవ. ధూమ్‌ధామ్‌కి పాదపూజ చేస్తున్న వాళ్ళందరూ లేచి రాఘవను ప్రతిఘటించబోయారు.

"ఆత్మాభిమానం లేని కుంతుల్లారా నోళ్ళు మూయండి" అని అతడు గర్జించేసరికి అందరూ తగ్గారు.

పరిస్థితి మళ్ళా యెదురుతిరిగేసరికి ధూమ్‌ధామ్ అంత యెత్తున లేచాడు.

"ఒక్కసారి కాదు. లక్షసార్లు చెబుతా... మాది మచ్చలేని వంశం....నీ వెవడివయ్యా యివన్నీ అడగడానికి? ఈ పెళ్ళి నీ కిష్టం లేనట్టుంది... ఎవర్రా అక్కడ? విడిదికి వెళ్ళి మన వాళ్ళందర్నీ పెట్టీ బేడా సర్దుకొని సిద్ధంగా వుండమని చెప్పు....పోదాం...." అంటూ వెనుదిరిగాడు, వెళ్ళబోతూ. అతని కాలర్ దొరకబుచ్చుకొని వెనక్కి లాగాడు రాఘవ "ఆగండి మచ్చలులేని పులిగారూ! మీ ఆర్భాటం నాకు తెలిసిందే....మీ అబ్బాయి శ్రీరామచంద్రుడు కాడనీ నాకు తెలుసు. మీ వంశంలోనే లేని గుణం అతనికెలా వచ్చిందో గాని అతడూ కామంతో కళ్ళు మూసుకుపోయి కాలు జారాడనీ నాకు తెలుసు. అయితే జరిగినదానికి అతడు పశ్చాత్తాపపడుతున్నాడని తెలుసుకొని-యీ పెళ్ళికి నేను అడ్డు చెప్పలేదు; ఈ విషయం యెవరికీ - మా మామగారికి కూడా - చెప్పలేదు. కాని మీ అబ్బాయి గౌరవానికీ, మీ వంశ మర్యాదకూ గోరీ కట్టదలచుకొని మీరింతగా తైతక్కలాడుతోంటే యెవరు మిమ్మల్ని రక్షించగలరు? .... ఇప్పుడు చెప్పండి. కామం వంశపారంపర్యంగా వస్తుందని సెలవిచ్చారు. మీ వంశంలోనే లేని కామం అతనికెలా వచ్చింది?... మీ అబ్బాయికి అసలు తండ్రి మీరేనా—అని నేనూ అడగగలను!" అంటూ కాలర్ వదిలేశాడు రాఘవ.

అయిపోయిందనుకున్న సినిమా ఊహాతీతమైన మలుపుతిరిగి ప్రేక్షకులను నిలబెట్టేసినట్టు—అందరూ అనుమానంగా, ఉత్కంఠగా ధూమ్‌ధామ్‌ని చూస్తూ ఊరకున్నారు!

ఈ మెరుపు దాడికి నిర్ఘాంతపోయాడు ధూమ్‌ధామ్. అతని హృదయం కుతకుతలాడిపోతోంది. రక్తం మరిగిపోతున్నది. కళ్లు అగ్నిగోళాలయాయి.

"ఏమిటయ్యా నీ దబాయింపు? తాగి వచ్చావా? మతిపోయిందా? మచ్చలేని మా వాడి మీద నిందలు మోపడమే కాక, నన్ను కూడా అవమానిస్తున్నావ్. నీ ఆరోపణకు సాక్ష్యం ఏదీ?" గొంతు చించుకున్నాడు.

సాక్ష్యం అనగానే కాస్త మెత్తబడినట్టు కనిపించాడు రాఘవ!

అంతే. నోటికి పూర్తి స్వతంత్రం యిచ్చాడు ధూమ్‌ధామ్. ఇక జానకి రామయ్యా హనం వచ్చింది "రుజువు చేయలేని విషయాలు చెప్పి పెళ్ళి చెడగొట్టాలని చూస్తున్నావా? అయినదేదో అయింది. ఇక వెళ్ల 'బూ" అనేసాడు చిరాకుగా.

హేళనగా నవ్వుకున్నాడు రాఘవ.

తరువాత — మాంత్రికుడు టోపీలోంచి ందేలుని తీసినట్లు, జేబులోంచి హఠాత్తుగా క కట్టతీసి ధూమ్‌ధామ్ మొగంమీద విసిరి ట్టాడు.

"మీకు కళ్లుంటే ఆ ఫోటోలు చూడండి. చ్చలేని మీ వంశోద్ధారకుడూ, సుమతీ కలిసి యించుకున్న ఫొటోలూ; ... వ్రాసుకున్న మ లేఖలూ....చదవండి....మీవాడు ఎంత నువంచకుడో తెలుస్తుంది....వీటి అవసరం ప్పటికైనా వస్తుందనే—నా భార్య కాల్చివేస్తోంటే — లాక్కొని దాచి వుంచాను.... ఇంకా మీకు నమ్మకం కుదరకపోతే విడిదికి పదండి....మీ అబ్బాయితోనే చెప్పిస్తా...." అంటూ సర్రున వెనుదిరిగి—అప్పటికి బాగా కోలుకున్న సుమతికి చేయూత నిచ్చి లేపి యింట్లోకి నడిపించుకు వెళ్ళాడు.

ఇంకా వుంది-అనుకున్న సినిమా హఠాత్తుగా ముగిసినట్టు కాసేపు నిశ్శబ్దంగా వుండిపోయారు పెళ్ళి పెద్దలు. ధూమ్‌ధామయ్య తల వంచేసాడు.

కుమారరత్నం యింత గ్రంధం నడిపాడని అతనికి నిజంగా తెలియదు.

ఇప్పుడేం చేయాలో తోచలేదు జానకిరామయ్యకు.

కొద్దిగా చురుతిళ్ళు తిన్నా, మగవాడు కాబట్టి పెళ్ళి కొడుకుని క్షమించేసి పెళ్ళి జరపడమే మంచిదని నిర్ణయించుకున్నారు. ధూమ్‌ధామయ్యకూడా అట్టే బెట్టు చూపలేదు.

కిటికీలోంచి—బయట పందిరిలో జరుగుతున్న తతంగం అంతా గమనిస్తున్న రాఘవ "ఛీ! వ్యక్తిత్వంలేని మంద! తన్నిన కాలునే పూజించే పిరికి పందలు! కొట్టిన చేతినే పైనుండి క్రిందవరకూ నాకే అభిమాన శూన్యులు!" అని ఛీత్కరించుకున్నాడు.

పందిరిలో జరుగుతున్న విషయాలన్నీ ఎప్పటికప్పుడు-గదిలో ఒంటరిగా కూర్చున్న పెళ్ళికూతురు సుచరితకు తెలుస్తూనే వున్నాయి. హడావుడిగా తల్లి లోనికి వచ్చింది. పెళ్ళికూతురు అలంకరణలకు తుది మెరుగులు దిద్దమని అమ్మలక్కలని హెచ్చరించింది.

ముహూర్తం సమీపిస్తున్నది.

హఠాత్తుగా — ఏదో నిర్ణయానికి వచ్చినట్టు నిలుచుంది సుచరిత.

"అమ్మా!నాకీపెళ్ళివద్దు"అంది దృఢంగా.

ఒక గండం గడిచింది అనుకునే సరికి మరొకటా? "ఏమిటే? మతిపోయిందా?" అడిగింది తల్లి అసహనంగా.

"మతి యిప్పుడే వచ్చింది....ఒకే తప్పు చేసిన యిద్దరిలో-అక్కని ఆడిపోసుకుంటూ, అతనికి పట్టం కట్టాలని మీరు ఎలా నిర్ణయించారో నా కర్థం కావడంలేదు. నాకు జీవితాంతం పెళ్ళి కాకపోయినా ఫర్వాలేదుగాని, అక్కకి అన్యాయం చేసిన నీచుడితో నా జీవితం పంచుకోలేను."

అలంకారాలు ఒకటొకటే తీసివేస్తూ తన గదిలోనికి వెళ్ళిపోతున్న సుచరితను దిగ్భ్రాంతిగా చూస్తూ వుండిపోయింది తల్లి! ❒